విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

సోమవారం 13 అక్టోబరు, 2025 4 పేజీలు

నేడు జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లాకు రాక :కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జాతీయ మానవహక్కుల కమీషన్ ఈనెల 13 నుండి 16వ తేది వరకు జిల్లాలో పర్యటించనుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమీషన్ విచారణ విభాగానికి చెందిన కుల్బీర్ సింగ్, యతిప్రకాశ్ శర్మ, సంజయ్ కుమార్‌లతో కూడిన బృందం ఈ నెల 13 నుండి 16 వ తేది వరకు నెల్లూరు జిల్లా, అల్లిమడుగూ పంచాయతీని సందర్శించి విచారణ నిర్వహించ నున్నారు. ఈ విచారణ సందర్భంగా, బృందం అల్లిమడుగూ గ్రామపంచాయతీ, ఆర్.ఎస్.ఆర్. ఇంజినీరింగ్ కళాశాల, నెల్లూరు జిల్లాలోని ఇతర సంబంధిత ప్రదేశాలను సందర్శిస్తుంది. సందర్శనలో భాగంగా, బృందం సంబంధిత వర్గాలు, ప్రభుత్వ సంస్థలు, అధికారులు మొదలైనవారి నుండినివేదికలనుస్వీకరరించనుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

నేర ప్రక్షాళనకు పోలీసుల శ్రీకారం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో పోలీసులు నేరాలను అరికట్టేందుకు, ముఖ్యంగా యువతను సన్మార్గంలో నడిపించేందుకు ఒక ముఖ్యమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కేవలం నేరాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా, నేరాలు జరగకుండా ముందే నివారించే లక్ష్యంతో ఆత్మకూరు ఎస్సై జిలాని బాషా ఆధ్వర్యంలో ఈ నేర ప్రక్షాళన కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ ప్రక్షాళనలో భాగంగా ఆత్మకూరు పట్టణంలో రాత్రి వేళల్లో ఏకాంతంగా ఉండే డార్క్ స్పాట్స్ పై పోలీసులు ప్రత్యేక దృష్టిసాగించారు. ఇటువంటి ప్రాంతాలు తరచుగా అసాంఘిక కార్యకలాపాలకు, ముఖ్యంగా దుర అలవాట్లకు బానిసలైన యువతకు ఆశ్రయంగా మారుతుంటాయి. ఈ డార్క్ స్పాట్స్‌లో సేద తీరుతున్న యువతను గుర్తించి, వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని, ఈ కౌన్సిలింగ్‌లో భాగంగా ఎస్.ఐ. జిలాని యువతకు వారి భవిష్యత్తు గురించి తల్లిదండ్రుల ఆశల గురించి వివరించి, మత్తు పదార్థాల వినియోగం, చెడు స్నేహాలు వంటి వాటి వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. వాళ్ళు మంచి జీవితాన్ని గడిపేందుకు, చదువు ఉద్యోగంపై దృష్టి పెట్టేవిధంగా వారి ని ప్రోత్సహించారు. పోలీసులు ఈ ప్రక్షాళనను కేవలం యువతకే పరిమితం చేయకుండా, తల్లిదండ్రులకు కూడా కౌన్సిలింగ్ ఇచ్చారు. పిల్లలు తప్పుదోవ పట్టకుండా ఉండాలంటే, ఇంట్లో కుటుంబ సభ్యులు పిల్లల మీద నిఘా ఉండటం ఎంతో ముఖ్యమని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూనే, వారి కదలికలను, స్నేహితులను గమనించాలని అన్నారు. ముఖ్యంగా, తల్లిదండ్రుల నియంత్రణలో లేని పిల్లల గురించి, వారి ప్రవర్తనలో తేడా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ వారు కోరారు. నేర ప్రక్షాళనలో భాగంగా పోలీసులు కఠిన హెచ్చరికలు కూడా జారీ చేశారు. రాత్రి వేళల్లో లేదా డార్క్ ఏరియాస్‌లో అనుమానాస్పదంగా ఎవరూ సంచరించరాదని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడేవారిపై, కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరిని ఉపేక్షించేది లేదని పోలీస్ వారు స్పష్టం చేశారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించండి

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఇందుకూరు పేట మండలం గంగపట్నం గ్రామంలో పెనుబల్లి రామకృష్ణయ్య రమణమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బహుమతి ప్రధానోత్సవం చేశారు. అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన గంగపట్నం జట్టు మొదటి బహుమతి గెలుచుకోగా 2 వ బహుమతి పల్లిపాడు 3,4 స్థానాలను యర్రంకిదిబ్బ, కుదిటిపాళెం జట్లు దక్కించుకున్నాయి. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన పెనుబల్లి రామకృష్ణయ్య రమణమ్మ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ పెనుబల్లి కృష్ణ చైతన్యని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కొనియాడారు. టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఛాంపియన్‌గా నిలిచిన గంగపట్నం జట్టు సభ్యులను అభినం దించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి యువత సన్మార్గంలో పయనించేందుకు క్రీడలు దోహదపడుతాయన్నారు క్రీడలు యువతలో దాగి ఉన్న శక్తిని మేల్కొలిపి వారిని గొప్ప లక్ష్యాలుదిశగానడిపిస్తాయన్నారు. క్రీడలతో ఫిజికల్ ఫిట్ నెస్ తో పాటు సహనం, పట్టుదల, సమిష్టి కృషి లాంటి నాయకత్వం లక్షణాలు మెరుగవుతాయని తెలిపారు. "విపిఆర్ ట్రస్ట్" ఆధ్వర్యంలో మన కోవూరు నియోజకవర్గంలో యువతకు వాలీబాల్, క్రికెట్ కిట్లు యిచ్చి క్రీడాకారులనుప్రోత్సహిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. క్రీడల్లో కావచ్చు జీవితంలో కావచ్చు మీరు ఎంత కష్టపడితే, అంత గొప్ప ఫలితాలు పొందుతారని క్రీడాకారులను ఉత్తేజపరిచారు. క్రీడలతో పాటు చదువుకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని మైదానంలో చూపించే ఉత్సాహాన్ని, ఏకాగ్రతను మీ చదువులో కూడా చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇందుకూరుపేట మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, కేతంరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, సర్పంచులు యూనిట్ మరియు క్లస్టర్ ఇంచార్జీలతో పాటు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వైద్యసేవల బకాయిలు వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఈనెల 10వ తేదీ నుండి ఎన్టీఆర్ వైద్య సేవలు నిలిపి వేయాలని ఆంధ్ర ప్రదేశ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ నిర్ణయించడంబాధాకరం. పేదల సంజీవని అయిన ఎన్టీఆర్ వైద్య సేవల పథకం ఆగితే పేదలకు సకాలంలో వైద్యం అందక ప్రాణాలు గాల్లో కలిసే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి అత్యవసర విభాగమైన ఆరోగ్య సేవలు ఆగిపోకుండా చూసేందుకు ప్రభుత్వం వెంటనే నిధులు వారికి రావలసిన నిధులను విడుదల చేయాలని,ఎన్టీఆర్ వైద్య సేవా పథకంఆగిపోకుండా చూడాలి. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిధులు విడుదల చేసే వరకు ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఎన్.టి.ఆర్వైద్యసేవలుయధాతధంగా కొనసాగించాలని, దీనిపైన ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తక్షణం సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యంతో చర్చలు జరిపి వారికి రావలసిన నిధులను ఏ విధంగా విడుదల చేస్తారో చేయాలని అదేవిధంగా వారితో ఈ పథకాన్ని కొనసాగించే విధంగా కోరుతూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేద ప్రజల ప్రాణాలను రక్షించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టకపోతే సామాన్య పేద మధ్యతరగతి ప్రజల ప్రాణాలు గాలిలో దీపంలా ఉంటాయని కనుక తక్షణం ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని నిధులను విడుదల చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లూరు జిల్లా సమితి కార్యదర్శి అరిగెల సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం:ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : రాష్ట్ర ప్రజలకు సంక్షేమం మరియు అభివృద్ధి అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమతుల్యంగా ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. కందుకూరు రూరల్ మండలం ఓగూరు గ్రామంలో ఆదివారం ఉదయం రూ. 60 లక్షల విలువైన సీసీ రోడ్లు, 20 లక్ష రూపాయల నిధులతో నిర్మించిన పి. హెచ్.సి బిల్డింగ్ ప్రారంభోత్సవం మరియు 10.00 లక్షల రూపాయల పంచాయితీ నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓగూరు గ్రామ ప్రజల ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేనని, గత ఎన్నికల్లో తనను మంచి మెజార్టీతో దీవించారని, ఈ గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు తాను కట్టుబడి ఉంటానని గ్రామంలోని అన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఓగూరు ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అనుభవం ముందు చూపుతో, భవిష్యత్ తరాల కోసం 20 ఏళ్ల విజన్‌ను తయారు చేసుకొని ముందుకు పోతున్నారని తెలిపారు. గతంలో ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంజనీరింగ్ కళాశాల, ప్రతి కుటుంబంలోనూ ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తయారయ్యాడంటే అది ఆయన సంస్కరణల వల్లనే అని గుర్తు చేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావాలని, రాజధాని కట్టాలని, ప్రజల దాహం తీర్చడానికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి దృఢ సంకల్పంతో ఉన్నారని, 75 ఏళ్ల వయసులో కూడా రాష్ట్ర ప్రజల కోసం రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారని ప్రశంసించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ముఖ్యమంత్రి తొలి నెలలోనే అమలు చేయడం ప్రారంభించారని నాగేశ్వరావు తెలిపారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అవ్వాతాతలకు రూ. 4,000, వికలాంగులకు రూ. 6,000, పర్మినెంట్‌గా మంచానికి పరిమితమైన వారికి రూ. 15,000 పింఛన్లు అందిస్తున్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు, 'తల్లికి వందనం' కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ. 15,000 చొప్పున, ఆటో డ్రైవర్లకు రూ. 15,000 ఆర్థిక సహాయం, రైతులకు 'అన్నదాత సుఖీభవ' కింద మొదటి విడతలో రూ. 7,000 ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని, నియోజకవర్గంలో 650 మంది లబ్ధిదారులకు

2లో

అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర- ముత్తుకూరు: మండలంలోని బ్రహ్మదేవుని పంచాయతీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా కృష్ణపట్నం కెనాల్ అంచున ఉన్న గిరిజనులకు చెందిన రెండు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆదివారం అగ్ని ప్రమాదానికి గురైనట్టు బాధితులు తెలిపారు. ఈ ప్రమాదంలో స్వామి కళ్ళు పద్మ, ముసునూరు రమణమ్మ లకు చెందిన పూరీలు దగ్ధం కావడంతో సిలిండర్లతో సహా మొత్తం కాలిపోయాయని , సర్వం కోల్పోయామని బాధ్యతలు తెలిపారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశానుసారం మండల కన్వీనర్ మెట్ల విష్ణువర్ధన్ రెడ్డిల సహకారంతో ఆదుకుంటామని బ్రహ్మ దేవం వైసిపి నాయకులు జడ్పిటిసి సభ్యులు వెంకట సుబ్బయ్య,మస్తాన్, సుబ్రహ్మణ్యం, జమీల్ భాష, బషీర్, సాయి, మణిలు తెలిపారు.

ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

విశాలాంధ్ర-కావలి: కావలిలో నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) బి.గోవిందయ్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి పట్టణంలో నిబంధనలు పాటించకుండా తరగతులు నిర్వహిస్తున్న పలు ప్రైవేటు విద్యా సంస్థలను ఆయన సందర్శించారు.నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల నుండి విద్యార్థులను వెంటనే ఇళ్లకు పంపివేయించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బి.గోవిందయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో ఏ ప్రైవేటు విద్యాసంస్థ అయినా నిబంధనలను ఉల్లంఘించి ఆదివారం తరగతులు నిర్వహించినట్లయితే, ఆ విద్యాసంస్థలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విద్యాసంస్థలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఆయన స్పష్టం చేశారు.

సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం:ఇంటూరి

(మొదటి పేజీ తరువాయి) సుమారు రూ. 5.5 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ అందించామన్నారు. బీపీఎల్ కుటుంబాలకు రూ. 25 లక్షల వరకు హెల్త్ పాలసీ (ఆరోగ్య బీమా) తీసుకొస్తున్నారని, పేదవాడు ఆరోగ్యపరంగా ఎక్కడా ఇబ్బంది పడకూడదనేది ముఖ్యమంత్రి ఆలోచన అని వివరించారు. కందుకూరు మండలంలో తీవ్రమైన ఫ్లోరిన్ సమస్యతో బాధపడుతున్నారని, ఆ సమస్య పరిష్కార దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సహకారంతో సాగర వాటర్, రామతీర్థం వాటర్ అందించేందుకు రూ. 22 కోట్ల రూపాయలతో జేజేఎం నిధులు మంజూరు అయ్యాయని, టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో భూమి పూజ చేస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు పల్లెటూర్లలో మూడు సెంట్ల ప్లాటు, పట్టణాల్లో రెండు సెంట్ల ప్లాట్లు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఈ గ్రామానికి ప్రైవేట్ ల్యాండ్‌ను కొని అయినా ప్లాట్లు ఇప్పించేందుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన గ్రామ సర్పంచ్ యనమద్రి సుబ్బారావు 10 కుటుంబాల వారికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు... పాత కొత్త నాయకులు అందరూ కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కొత్తగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు..మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మెడికల్ కాలేజీల విషయంపై 'కోటి సంతకాలు' అని మాట్లాడటం అవివేకం అని, రాష్ట్ర ప్రజలు వారి అనుభవరాహిత్యాన్ని గమనించే 11 సీట్లకు పరిమితం చేశారని మండిపడ్డారు. గత పాలనలో కల్తీ మద్యం వ్యాపారం, ఇసుక, గ్రావెల్ అమ్ముకొని దోచుకున్నారే తప్ప అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఎల్ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మంచి సలహాలు ఇవ్వాలని, ప్రజలందరూ కూడా అభివృద్ధిని గమనించి సహకరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఓగూరు గ్రామ మహిళలు యువత పార్టీ నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు.ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు , అల్లం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఓగూరు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని గుర్రంపై ఊరేగిస్తూ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నజ్యోతి, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ధామా మల్లేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోగినేని వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, అల్లం రాదయ్య, రాయపాటి శ్రీనివాసరావు, ఆంధ్రా వెంకటేశ్వర్లు, పచ్చవ తిరుపతి స్వామి, బుర్రా సింగయ్య, పల్లె రఘు, మోహన్ పార్టీ నాయకులు నార్నె రోశయ్య, గుల్ల సుధాకర్, నాదెళ్ల రమణయ్య, వలేటివారిపాలెం సొసైటీ అధ్యక్షులు గుత్తా మహేశ్వరరావు, మరియు మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు మహిళలు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న

ఏపీ ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లాఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి కుంచెం మహేశ్వర రావు కుటుంబ సభ్యులతో ఆదివారం శ్రీ స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి మరియు దేవస్థాన సహాయ కమీషనరు కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి అతిథులను ఆలయ మర్యాదలతో స్వాగతించి,అతిథుల గోత్రనామాలతో శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపించి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదములు అందజేశారు. ఆలయ అర్చకులు వేద పండితులు అతిథులకు వేద ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు నక్కల శివకృష్ణ, తిరువాయిపాటి నందకుమార్, పెన్నతూరు సుమలత,జొన్నలగడ్డ వరలక్ష్మి, పాలూరు చాముండేశ్వరి, కీలుకుప్ప శ్రీనివాసులు, సూరాయపాలెం ప్రత్యూష, ముంగర సుధాకర్, రామాయణం సుధారాణి, కొల్లపూడి శారద,ఎక్స్ అఫిషియో సభ్యులు వారణాశి వెంకట శివ గంగా ప్రసాద్ పాల్గొన్నారు.

బాల భవన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అబ్దుల్ కలామ్ జయంతి నీ పురస్కరించుకొని బాల్ భవన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని ఎస్సార్ కే విశ్వ సాయి హై స్కూల్ నందు నెల్లూరు నగరంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం వక్తృత్వము వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని బాల భవన్ డైరెక్టర్ గోవిందరాజు సుభద్ర దేవి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి బయటకి తీసుకురావడానికి ఈ విధంగా బాల్భవన ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని ఈ పోటీలలో పలు పాఠశాలల నుంచి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వారు అబ్దుల్ కలాం గురించి కవితలు, చిత్రలేఖనము, వక్తృత్వ పోటీల లలో పాల్గొనటమే కాక వారు అబ్దుల్ కలాం గురించి ఎన్నో విషయాలు చెప్పటం నిజంగాఆశ్చర్యకరమవుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో క్విజ్ కి ఉపాధ్యాయులు సుందరి . వ్యాసరచన కి పల్లిపాడు డైట్కాలేజీ ఉపాధ్యాయురాలు నీరజ. వక్తృత్వం పోటీలకు కి రాజా గార్లు న్యాయ నిర్ణయితలుగావ్యవహరించారు వ్యవహరించారు. ఇంకా సునీల్.భవాని తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సుభద్రాదేవి స్వీట్లు చాక్లెట్ స్వీట్లు పంచిపెట్టడంతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరిని ప్రశంసిస్తూ వారికి ప్రశంస పత్రాలు కూడా అందజేశారు.

కోట మిట్టలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కోటమిట్ట ప్రాంతంలో 42వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి శంకుస్థాపన చేశారు. ముఖ్యఅతిథిగా సిటీ అధ్యక్షుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 42 వార్డు పార్టీ ఇంచార్జ్ షేక్ అల్లాబక్షు ఇర్ఫాన్ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, మైనార్టీలకు అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుబి మోగిస్తుందని అన్నారు. వైసిపి టిడిపి బిజెపి చేతిలో కీలుబొమ్మలని, వారి పాలనలో ప్రజలను వంచిస్తున్నారని మస్తాన్వలి అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండదండలు అందించాలని వార్డ్ ఇంచార్జ్ ఇర్ఫాన్ కోరారు. కార్యక్రమంలో సిటీ ఉపాధ్యక్షుడు కే సంజయ్ కుమార్. జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ సుధీర్, మైనార్టీ అధ్యక్షుడు రెహమాన్, రూరల్ మల్లికార్జున రెడ్డి,అజావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైయస్సార్సీపి బీసీ సెల్

కార్యనిర్వాహ సభ్యులుగా చింతలపూడి సురేష్

విశాలాంధ్ర-కందుకూరు : మాజీ ముఖ్యమంత్రి వైసిపిఅధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విడుదలైన అనుబంధ విభాగాల జిల్లా బీసీ సెల్ కార్యనిర్వహణ సభ్యులుగా చింతలపూడి సురేష్ ని నియమించడమైనది. ఆదివారం మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,గణేశం గంగిరెడ్డి, వల్లూరి కోటేశ్వరరావు, చింతలపూడి సుధాకర్, తల్లపనేని గోపి, షేక్ రహీం, కానాల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోటూరు పల్లిలో మసుం వల్లి దర్గా గంధం మహోత్సవం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలం కోటురుపల్లి గ్రామం నందు మసుం వల్లి దర్గా గంధం మహోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థన చేసిన కలువాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చల్లా రఘురామి రెడ్డి ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు,కోటురుపల్లి ,ఉయ్యాలపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నేన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం :యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బాంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. నం.	ఎల్ఏఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎకౌంట్ నెం.11206116842 1.శ్రీధర్ కొండూరు 2. కొండూరు సుకన్య 3. కొండూరు సుధీర్ (హామీదారు)	28 డిసెంబరు-2023	13-డిసెంబరు-2023 నాటికి రూ.21,66,556.79/-	08-అక్టోబరు-2025
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, అల్లూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, విడవలూరు మండలం రామతీర్థం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, శివాలయం వీధి, వార్డ్ నం.1, సర్వే నం.876లో ఉన్న 40 అంకణాలు లేదా 320 చదరపు గజాల భూమి విస్తీర్ణం మరియు నిర్మాణం పూర్తిగాని 25 అంకణముల భవనం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: ఈ ఆస్తిలోకి ప్రవేశించే హక్కు, దక్షిణం: గాధంశెట్టి సుందరం గారి ఇల్లు, పడమర: వీధి, ఉత్తరం: గోపిశెట్టి బోయయ్య. పై సరిహద్దుల పరిధిలో అన్ని అనుభవ హక్కులతో సహా 40 అంకణాలు లేదా 320 చదరపు గజాల భూమి విస్తీర్ణం మరియు నిర్మాణం పూర్తిగాని 25 అంకణముల ఆర్‌సిసి భవనం			
2.	లోన్ ఎకౌంట్ నెం. HFLPRONLR000005012157 1. దాసరి ప్రసాద్‌బాబు 2. దాసరి ఆదిలక్ష్మమ్మ	06 మే-2025	05-మే-2025 నాటికి రూ.7,75,580.24/-	08-అక్టోబరు-2025
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, పొదలకూర్ ఎస్ఆర్‌ఓ పరిధి, చేజర్ల మండలం, యనమదల గ్రామ పంచాయతీ, యనమదల మజారా యర్రబల్లి గ్రామం, అసెస్‌మెంట్ నంబర్ 148, డోర్ నంబర్ 1-148, సర్వే నం.151 నందు 6 అంకాణాలు లేదా 432 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో నిర్మాణంలో ఉన్న ఆర్‌సిసి పైకప్పు భవనంతో 30 అంకాణాలు లేదా 240 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: పెండెం నారాయణ ఇల్లు, దక్షిణం :: వెండిపల్లి పెంచలమ్మ ఇల్లు, పడమర: పెండం చంద్రమౌళి ఇల్లు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు			

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 13 అక్టోబరు, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

యువకుడిని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో తెల్లవారుజామున ఎస్ పేట, గుడిపాడు వెళుతున్న బస్సు, బస్టాండ్ నుండి టర్నింగ్ తిరుగుతున్న సమయంలో ఎదురుగా కాలినడకన వస్తున్న గడ్డం నాగరాజు అనే యువకుడిని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. బస్సు ఢీ కొట్టడం వల్లన అతని ఎడమ కాలు విరిగి నుజ్జు,నుజ్జు అయింది. అక్కడ ఉన్నటువంటి స్థానికులు ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం వలన ఈ ప్రమాదం జరిగిం దంటూ, క్షతగాత్రుడిని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. సంఘటన తెలుసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఇంక మా కుటుంబం ఎలా బ్రతకాలంటూ కన్నీరు మున్నిరైయ్యారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత: బొబ్బేపల్లి

విశాలాంధ్ర - పొదలకూరు: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు అన్నారు. పట్టణంలోని శ్రామిక నగర్లో ఆదివారం ఆయన పారిశుద్ధ్య పనులు చేయించారు. చాలా రోజుల నుండి సైడు కాలువల్లో పేరుకుపోయిన మురుగును తొలగించి, బ్లీచింగ్ చల్లించారు. అనంతరం స్థానికులతో మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి వుండాలన్నారు. లేనియెడల అనేక వ్యాధులు వచ్చే అవకాశం వుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. స్థానిక సమస్యలు తమ దృష్టికి తెస్తే, తప్పక స్పందిస్తామన్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యనమల మధు, సందూరి శ్రీహరి, పొట్లూరు సుబ్రహ్మణ్యం, రమణయ్య, పంతగిరి పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమంలోని పిల్లలకు దుస్తులు, టపాసులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జనహిత వాత్సల్య ఆశ్రమం ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవి. సాంబశివరావు ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా ఆశ్రమం నందు ఉన్న పిల్లలకు నూతన వస్త్రములు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమను ఉద్దేశించి వాత్సల్యఆశ్రమం అధ్యక్షులు పి.రామదండు, జి.సుధీర్ బాబు సమగ్రశిక్ష ఎం.యమ్.ఓ, చేజర్ల సుధాకర్ రావు ఎపి హంస, ఎపిజిఈఫ్ జిల్లాఅధ్యక్షులు,ఆర్.మురళీధర్ యంఈఓ దువ్వూరు నగేష్ రెడ్డిప్రముఖవ్యాపారవేత్త,ఎం.పరిమళసేవాటీంనిర్వాహకులు, డా.ఎ.బి. రవికుమార్ ప్రిన్సిపాల్ జీవిఆర్ ఆర్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ వారు, ఆర్ ఇందిరా రిటైర్డ్ సిహెచ్ఓ, వ్యాపారవేత్త జేపీ జైన్ ప్రసంగించారు. వాత్సల్య ఆశ్రమం విద్యార్థులను విద్యతో పాటు అన్ని రంగాల్లో ఎంతో గొప్పగా తీర్చిదిద్దుతున్నారు అని కొనియాడారు, తల్లిదండ్రులు లేదనే కొరవ లేకుండా పిల్లలకు దీపావళికి కొత్త బట్టలు ముందుగానే అందజేయడం తోపాటు పిల్లలకు దీపావళి టపాసులను వ్యాపారవేత్త దువ్వూరు నగేష్ రెడ్డి అందించారు. టి శ్రవణ్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు హరిప్రసాద్ శిరీష పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి స్నాక్స్ అందజేయడం జరిగింది. చిన్మయ మిషన్ వారు నిర్వహించిన భగవద్గీత శ్లోకాలు కాంపిటీషన్లో విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర -రాపూరు : గోనుపల్లి గ్రామపంచాయతీలో గొనుపల్లి గ్రామానికి చెందిన ఎస్టీ కాలనీ నివాసి అయిన యాకసిరి వెంకట రమణమ్మ మృతి చెందడంతో వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించిన గోనుపల్లి తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు ఈగ రాజారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి వారికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5000/- (ఐదువేల రూపా యల)ను ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగినది. పేదలకు నేనున్నానంటూ ముందుకు వచ్చే రాజారెడ్డికి అభినందనలు తెలియ జేసిన కాలనీ వాసులు.

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి: ఉప సర్పంచ్

విశాలాంధ్ర -మనుబోలు: ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని జట్ల కొండూరు ఉప సర్పంచ్ ఆవుల తులసీరామ్ యాదవ్ పేర్కొన్నారు. జట్లకొండూరు పంచాయతీ వైస్ ప్రెసిడెంట్, స్టేట్ సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ ఆధ్వర్యంలో జట్లకొండూరు పంచాయతీ లోఆదివారం అరుంధతి వాడలో మాత్తమ్మ గుడి వద్ద గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యంలో మనం - మన ఊరు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉదేశం జట్లకొండూరు పంచాయతీలోని 7 హేబిటేషన్లో ఒకొక్క హ్యాబిటషన్లో తిరిగి అక్కడ ప్రజల సమక్షంలో సమస్యలు తెలుసు కుని వాటిని తీర్చే ఇదేశంతో మరియు రాబోవు పంచాయతీ ఎలక్షన్ లో అందరం కలిసి కట్టుగా నిలబడి జట్లకొండూరు పంచాయతీని గెలిపించుకొంటామని తెలియచేయడం జరిగింది. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహాయ సహకారాలతో జట్లకొండూరు పంచాయతీ అభివృద్ధి బాటలో నడవడం జరిగింది. ఎవరు ఐతే భూమి ఉండి వారి సాగు చేసుకుంటున్న ప్రతి ఒకరికి పట్టాలు నమోదు చేసి ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలో రోడ్ లు కాలువలు డొంకలు,కరెంట్ ట్రాన్సఫార్మర్లు, లైన్ లు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి కార్యక్రమంలో కాకాణి సర్వేపల్లి నియోజక వర్గంమొత్తం చేయడం జరిగింది, ప్రభుత్వం వుంది కదా అని పేదవారు చేసుకుంటున్న భూముల మీద ఆక్రమించుకోవాలని చుసిన, రోడ్ లు స్మశానలు, కాలువలు ఇలా ఆక్రమించుకుని వున్నా వారికీ రాబోవు రోజులో ప్రభుత్వం అధికారం లోకి రాగానే వారందరికీ మీద చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలియచేయడం జరిగింది, మీ అరెస్ట్ లకు,ఉడుత బెదిరింపులకు భయపడే వారిమీ కాదు, న్యాయం పక్క మాత్రమే నిలబడే వారమని తెలియచేసినారు, రాబోవు జట్లకొండూరు పంచాతి ఎలక్షన్ లో ప్రజలందరూ కలసి కట్టుగా ఏర్పడి పంచాయతీ లు గెలిపించుకుని కాకాణి అన్న కి బహుమతిగా ఇస్తామని తెలియచేయడం జరిగింది. బధిపూడి సురేష్ వర్డు మెంబర్ మాట్లాడుతూ గ్రామంలో అధికారం వుంది కదా అని పేద ప్రజలను ఇబంది పెడితే ఎవరు చూస్తూ ఊరుకోరాని, హౌస్ లు కట్టుకునే వారికీ మట్టి తొలించుకును పర్మిషన్ ఇవని అధికారులు, అధికార పార్టీ నాయకులు మాత్రం ఇరిగేషన్ కలువలతో పాటు మట్టిని డబులకు అమేస్తుంటే పటించుకోడంలేదని తెలియచేసినారు, అధికార పార్టీ నాయకులు చేసే నాయకుల అవినీతిని, అన్యాయానికి ఎదురుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఈపూరు రవీంద్ర, కసుమూరు మని, సునీల్, కట్టుమూరి శ్రీనివాసులు, కసుమూరు సురేష్, మాధవ్, వెంకటరమణ, పెంచలయ్య,నల్లిపాక శంకర్, కోటి,మల్లారపు శ్రీనివాసులు,రాజేంద్ర,దిలీప్,వెంకయ్య, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

అంకాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -వరికుంటపాదు: వీరువూరు(కోటవర్ధ పల్లి) వద్ద శ్రీ అంకాళమ్మ తల్లికి ఈ రోజు ప్రత్యేకమైన పూజలు నిర్వహించడం జరిగింది. కోటవర్ధ పల్లి తెలజాల నరసింహులు ఆధ్వర్యంలో అమ్మ వారికీ పొంగలి, నైవేద్యం పెట్టడం జరిగింది. ఊరిలో అందరూ బాగుండాలని కోరుకున్నారు అదేవిదంగా సకాలంలో వర్షాలు కురిచి పంటలు బాగా పండాలని మరియు పశువులు అన్ని బాగుండాలని కోరుకున్నారు.

మాలేపాటిని ఇలా చూస్తాననుకోలేదు : బొల్లినేని

విశాలాంధ్ర - దగదర్తి : రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు ని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు ఆదివారం మణిపాల్ హాస్పిటల్లో పరామర్శించారు. వెంటిలేటర్ పై ఉన్న ఆయనను చూసి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. సుబ్బానాయుడిని ఈ స్థితిలో చూస్తానని అనుకోలేదని వారి కుటుంబ సభ్యులతో ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా ఆ భగవంతుని కరుణతో ఆయన త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా వేడుకున్నారు..

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు మండలం అక్కంపేట కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆంజనేయ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్పి శివ రాకేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కులమ తాలకు అతీతంగా అందరూ పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో నాయకులు ఫయాజ్, కోదండరామిరెడ్డి, అమీర్ భాషా, వేణుగోపాల్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట జలకన్య బొమ్మ దగ్గర కె.వి.ఆర్ గ్రాండ్ మినీ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం జరిగింది. ముందుగా కెవిఆర్ గ్రాండ్ మినీ ఫంక్షన్ హాల్ను టిడిపి నాయకులు ఆనం రంగమయూర్ రెడ్డి, మామిడాల మధు, జనసేన సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్, విద్యావేత్త నేతాజీ సుబ్బారెడ్డి ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పొన్నాల అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉండేలా ఈ ఫంక్షన్ హాల్ ను రూపొందించామన్నారు. 300 మంది సీటింగ్ కలిగిన ఫంక్షన్ హాల్ ఉందని వివాహాది శుభ కార్యాలు జరుపుకునేందుకు అనువుగా ఉందన్నారు. తమ ఫంక్షన్ హాల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - పొదలకూరు: పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రలయ ఆధ్వర్యంలో పొదలకూరులోని విజేత స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ చాగణం గౌరిశంకర్, సీఈవో సీతారామ నాయుడు ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం లో పొదలకూరు మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి 320 మంది వచ్చారన్నారు, కంటి జబ్బులతో బాధపడే వారికి పరీక్షలను నిర్వహించి, 100 మందికి ఉచితముగా మందులు పంపిణీ చేసేమన్నారు. 85 రోగులకు ఉచిత కంటి అద్దాలు, 70 మందికి ఉచితంగా ఆపరేషన్ లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోట్రస్ట్ ఏవో కృష్ణ విజేత స్కూల్ కరస్పాండెంట్ కామాక్షి, అరవింద్ నేత్రలయ సిబ్బంది జీవన్, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కుచట్టానికి 20 ఏళ్లు

లోక్‌సత్తా నేత మాలకొండారెడ్డి

విశాలాంధ్ర-జలదంకి: సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అవినీతి ని నియంత్రించాలని లోక్సత్త ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాలకొండారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు .. ప్రజా స్వామ్యం లో అధికారం సొమ్ము ప్రజల దని పాలనా సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని పోరాడి సాధించుకున్నారు 2005 %శీష్% 12 న కేంద్ర ప్రభుత్వం ఈ సహ చట్టాన్ని తీసుకోరావడం జరిగింది అన్నారు ఈ చట్టం అమలు చేసి 20 సంవత్సరాలు అయిందన్నారు. ఈ సహ చట్టం ప్రకారం సెక్షన్ 4 , 1 ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం దగ్గర17 అంశాల సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. అడిగిన సమాచారాన్ని పోరులకి 30 రోజుల్లో ఇవ్వాలన్నారు నిర్లక్ష్యం చేసినా, జాప్యం చేసినా 250 నుండి 25000 ల రూపాయల వరకు అపరాధ రుసుము వేయొచ్చు అన్నారు. ఈ చట్టం అమలు జరపడం వలన పరిపాలనలో పారదర్శకత్వం ఏర్పడి అవినీతిని నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు.ప్రజలు ప్రజాస్వామిక వాదులు పౌర సంస్థలు ప్రజాప్రతినిధులు అధికారులు ఈ చట్టంపై ప్రజలలో అవగాహన కల్పించి పటిష్టంగా అమలు చేయాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రతపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : వికాస్ హై స్కూల్ నందు మహిళలు మహిళలు పాల్గొని పరిసరాల పరిశుభ్రత గురించి చాలా బాగా రాశారు. ఎక్కువమంది ఈ వ్యాచరచన పోటీల్లో పాల్గొన్నారు. మహిళలు కొంతమంది ఇంగ్లీషులో కొంతమంది తెలుగులో రాశారు .వారికి వేరువేరుగా బహుమతి ప్రధానం ఉంటుంది. మరో 20 మందికి ప్రోత్సహిక బహుమతులు ఉంటాయి. వచ్చే ఆదివారం వీరందరికీ ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరుగుతుంది. ఈ సందర్భంగా కర్నం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 14 డివిజన్లో ఒకరోజు ఒక వీధి పరిశుభ్రంలో భాగంగా డివిజన్లో చాలా వరకు వీధులు శుభ్రం చేశారు. ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈరోజు మహిళలకు పరిసరాల పరిశుభ్రత గురించి వ్యాసరచన పోటీ నిర్వహించారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలందరికీ పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ ఎలాంటి చిన్న చిన్న పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం ప్రజలందరూ కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోడ్లమీద చెత్త వేయకుండా ట్రాక్టర్ వచ్చినపుడు మాత్రమే ఆ బండిలో వేయాలన్నారు. దోమల నివారణకు పవర్ స్ప్రే ద్వారా దోమల మందు పిసికారి చేయడం జరుగుతుంది. ఆయిల్ బాల్స్, ఫాగింగ్ చేయించడం జరుగుతుంది. అలాగే రోడ్డుమీద గడ్డిని చెక్కించడం కాలువల్లో షీల్డ్ తీయించడం ఇలాంటి కార్యక్రమాలు చేపతున్నారని కర్నం అన్నారు.

మాలేపాటిని పరామర్శించిన బిఎంఆర్

విశాలాంధ్ర - దగదర్తి : తాడేపల్లిలోని మణిపాల్ హాస్పిటల్ నందు మెదడుకు శస్త్ర చికిత్స చేయించుకుని వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడుని ఆదివారం రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పరామర్శించారు. ఆసుపత్రిలో ఉన్న ఆయనను చూసి, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకొని, ఆయనకు పూర్తి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు..

కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించిన ఎంఎల్ఏ

విశాలాంధ్ర-రాపూరు : కొత్తగా సెలెక్ట్ అయిన ఉపాధ్యాయులకు సన్మా నించిన వెంకటగిరి నియోజక వర్గ శాసన సభ్యులు కురు గొండ్ల రామ కృష్ణ నివాసము నందు నియోజకవర్గ స్థాయిలోని కొత్తగా సెలెక్ట్ అయిన 64 మంది ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాపూరు మండలంలో సుమారు 15 మందికి సన్మానించారు. వీరిలో ఒకరైనతన మిత్రులు సయ్యద్ సిరాజ్ అహమ్మద్ కుమార్తె సయ్యద్ షబ్నాజ్ హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు మాజీ వైస్ సర్పంచ్ తిరుపతి పార్ల మెంట్ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్ ఎమ్మెల్యేతో కలిసి సయ్యద్ షబ్నాజ్ ను వారి తల్లిదం డ్రులను ఘనంగా సన్మానించారు.

కాకానితో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి భేటీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు సిటీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పార్టీని మరింత బలోపేతం చేయడంపై జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిలు జిల్లా కేంద్రంలో వైసిపి కార్యక్రమాలు మరింత విస్తృతం చేసేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదివారం జరిగిన ఇరువురి సమావేశంలో పలు అంశాలపై ఈ సందర్భంగా వారు చర్చించుకున్నారు. గత ఒకటిన్నర సంవత్సరాలుగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టటంతో పాటు పార్టీ మరింత బలపడిందని ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కాకాణి సూచించారు. డివిజన్ స్థాయిలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దాలన్నారు. రాబోయే కార్పొరేషన్, స్థానిక సంస్థలకు సంబంధించి పలు అంశాలు చర్చలలో సాగినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా నెల్లూరు నగరంలో రానున్న స్థానిక కార్పొరేషన్ ఎన్నికలకు ఇప్పటినుంచి రంగం సిద్ధం చేసుకోవాలని ఇరువురు చర్చించుకున్నారు.

సీఐటీయూ జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శుల ఎంపిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సిఐటియు 12వ జిల్లా మహాసభలు నరుకూరులో రెండు రోజులు పాటు జరిగాయి నూతన కమిటీని ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులుగా టీవీ ప్రసాద్ గోగుల శ్రీనివాసులు ఎన్నికయ్యారు. విశాఖపట్నంలోజరిగేఆలిండియామహాసభలను జయప్రదం చేయాలని కార్మికులందరూ ఒక తాటి మీదకు వచ్చి పోరాడాల్సిన తరుణం వచ్చిందని ఇప్పటికే అటు కేంద్రంలో బిజెపి ఇటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని అనేక కార్మిక చట్టాలను తుంగలో దక్కుతున్నారని అన్నారు.

గంగమ్మ తల్లికి ఖడ్గం బహూకరణ

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు పట్టణంలోని గంగమ్మ తల్లికి ఆదివారం పంచాయితీ పరిధి లోని లింగంపల్లి గ్రామానికి చెందిన పెద మాదిగ పెంచ లయ్య ఖడ్గాన్ని బహూక రించారు. స్థానిక పంచాయితీ బస్టాండ్ నుంచి ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకెళ్లి అమ్మవారికి ఖడ్గాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, పెదగొల్ల నరసింహులు, ఆలయ అర్చకురాలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేకి ఘన స్వాగతం

విశాలాంధ్ర-కావలి: వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు, అల్లూరు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డికి వైయస్సార్సీపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు శనివారం భారీ స్థాయిలో స్వాగతం పలికారు. వైయస్సార్సీపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ సభ్యుడుగా నియమితులైన తర్వాత మొట్టమొదటిసారిగా కావలి నియోజవర్గంలో అడుగు పెట్టిన సందర్భంగా స్వాగతం ఏర్పాట్లు భారీ స్థాయిలో ఏర్పాటు చేయడంతో అల్లూరు లో పండగ వాతావరణం నెలకుంది . ఈ సందర్భంగా భారీ కేకు కట్ చేసి , శాలువతో పూల దండలతో సత్కరించి విష్ణువర్ధన్ రెడ్డి పై అభిమానని మరోసారి రుజువు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డికి సముచిత స్థానం ఇవ్వడంతో అభిమానులు ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో అనంత రాజు బాలకృష్ణం రాజు,గోసాల గోపాల్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, గోపి , పూనూరు మురళీధర్, రెడ్డి తిరుమల్ రెడ్డి మాధవరావు, వంశి, ఆంజనేయులు రాజు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాదికి సన్మానం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: గుంటూరులోని ఏపీ బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పల్లపు కృష్ణను, తాము ఆత్మీయ పూర్వకంగా సన్మానించినట్లు న్యాయవాదులు ఇర్ల వెంకటరమణయ్య, గుంజి నరేష్, అభిసాగర్ లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి బీసీ నాయకులు సమావేశాలలో తాము హాజరైనట్లు తెలిపారు. ఆ సమావేశంలో అనేక అంశాలపై చర్చించినట్లు తెలిపారు. బీసీ భావజాలాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని, సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఉచిత మోడల్ లా సెట్, ఏపీపీ టెస్ట్ లు నిర్వహిస్తూ బీసీల అభివృద్ధికి కృష్ణ కృషి చేస్తున్నారని తెలిపారు. త్వరలో అన్ని జిల్లాలలో నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు సమావేశంలో తెలిపారన్నారు.